క్లుప్తంగా

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ


నరేందర్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల

చిట్యాల : మండలంలోని నేరడ గ్రామానికి చెందిన వెంకటేశ్వరావు రెండో కుమారుడు నరేందర్(56) పది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో శనివారం నేరడకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు చేరుకుని నరేందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి తండ్రి వెంకటేశ్వరావును ఆయన పరామర్శించారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుబ్బాక నర్సింహారెడ్డి, సుంకరి మల్లేష్‌గౌడ్, దుబ్బాక వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కు ఘన స్వాగతం

నకిరేకల్ : కట్టంగూరు మండలం అయిటిపాముల లిఫ్ట్ పనులను పరిశీలించేందుకు శనివారం వచ్చిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నకిరేకల్‌లో స్థానిక ఎమ్మెల్యే వీరేశం ఘన స్వాగతం పలికారు. సూర్యాపేట జిల్లాలో తన పర్యటనను ముగించుకుని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నకిరేకల్‌కు విచ్చేశారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఇంటికి చేరుకుని తేనేటి విందును స్వీకరించారు. అనంతరం అయిటిపాముల లిఫ్ట్‌ను పరిశీలించేదుకు వెళ్లారు. స్వాగతం పలికిన వారిలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బచ్చుపల్లి గంధర్‌రావు, మార్కెట్, మున్సిపల్ చైర్ పర్సన్లు గుత్తా మంజుల మాధవరెడ్డి, చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వేంకటేశ్వరరావు నాయకులు ఉన్నారు.

ఎల్‌ఈడీ లైట్ల అందజేత

కనగల్ : మండల పరిధిలోని తేలకంటిగూడెం గ్రామానికి మంత్రి కోమటిరెడ్డి సహకారంతో రూ.2లక్షల విలువ గల ఎల్‌ఈడీ లైట్లను ఇప్పించగా శనివారం గ్రామంలో పనులు చేపట్టినట్లు పంచాయతీ ఏఈ, గ్రామ స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ తెలిపాడు. గ్రామం తరుపున మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొగరి రాంబాబు, కార్యదర్శి క్రాంతి నామా శ్రీనివాస్, బైరు నాగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా శంకర్



నార్కట్‌పల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నార్కట్‌పల్లి మండల కార్యవర్గాన్ని మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా సహా కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ తెలిపారు. సీపీఐ మండల కార్యదర్శిగా పెండ్యాల శంకర్, సహాయ కార్యదర్శిగా వంగాల నాగయ్యలతో పాటు మరో 11మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

ఆపరేషన్ కగార్‌ను ఆపాలనడం సరికాదు

నల్లగొండ టూటౌన్ : ప్రజాస్వామ్యంలో హింసకు తావు ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిర్వహిస్తుందని, మాజీ సీఎం కేసీఆర్ ఆపరేషన్ కగార్ ఆపాలనడం సరికాదని ఏబీవీపీ ఎంజీ యూనివర్సిటీ అధ్యక్షుడుఎ రాగిపణి హనుమాన్ అన్నారు. శనివారం ఎంజీ యూనివర్సిటీ ఆవరణలో మావోయిస్టులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి నక్సల్స్ ఆటంకం కల్పించారని మావోయిస్టులపై ఎందుకు ఉక్కుపాదం మోపరాదో కేసీఆర్ చెప్పాలన్నారు. కొందరు శాంతి చర్చలు చేయాలని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా తృతీయ వార్షికోత్సవం

కనగల్ : మండల పరిధిలోని పర్వతగిరిలో గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠ మహేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు గంపలతో ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామ మహిళలు భారీ సంఖ్యలో బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ కులస్తుల పెద్దలు, యువకులు, ఉన్నారు.

పశువుల అక్రమ రవాణా

చిట్యాల : పట్టణంలోని జాతీయ రహదారి మీదుగా అక్రమంగా రవాణాఅవుతున్న పశువులను శనివారం పట్టుకున్నట్లు చిట్యాల ఎస్ఐ అబ్రిన్ నసీహ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని ముషిరాబాద్‌కు చెందిన మహమ్మద్ నవీద్, మహ్మద్ వహీద్‌లు మిర్యాలగూడ నుంచి ఎనిమిది పశువులను డీసీఎం వాహనంలో నార్సింగికి తరలిస్తున్నారు. దీంతో చిట్యాలలోని జాతీయ రహదారిపై రైల్వేస్టేషన్ ఎక్స్ రోడ్డు వద్ద పోలీసుల తనిఖీల్లో అక్రమంగా పశువుల రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు, వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా!

- రాత్రి పూట రోడ్లపై చెత్త వేస్తున్న దుకాణాదారులు
- ఇప్పటి వరకు 28 దుకాణాల యజమానులకు ఫైన్
- సంపూర్ణ పారిశుద్ధ్యం దిశగా పంచాయతీ అడుగులు


దుకాణాల యజమానులకు నోటీసులు అందిస్తున్న ఎంపీడీఓ, పంచాయతీ అధికారులు

మునుగోడు : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో సంపూర్ణ పారిశుద్ధ్య సాధనే లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. ఒక పక్కన నిత్యం ప్రధాన కూడలిలోని రోడ్లను శుభ్రం చేయడంతో పాటు ఇతర పారిశుద్ధ్య పనులను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అయినా కొందరు దుకాణాల యజమానులు గ్రామ పంచాయితీ నియమ, నిబంధనలు పాటించకుండా రాత్రి సమయంలో తమ దుకాణాల్లోని చెత్తను రోడ్లపై పడేస్తున్నారు. దీంతో ఆ రోడ్లు ఎప్పటిలాగే చెత్త కుప్పలతో దర్శనమిస్తున్నాయి. దీంతో సంబంధిత అధికా రులు మాటలతో కాకుండా చేతలతో చర్యలు తీసుకుంటున్నారు. ఎవ్వరైనా దుకాణంలోని చెత్తను చెత్తసేకరణ ట్రాక్టర్‌లో కాకుండా రోడ్లపై పడేస్తే వారికి జరిమానాలు విధిస్తున్నారు.

రూ.500 వరకు జరిమానా

మండల కేంద్రంలో దాదాపు 6వేలకు పైగా జనాభా నివాసం ఉంటారు. అంతేగాకుండా ప్రధాన రహదారులకు ఇరువైపులా దాదాపు 300లకుపైగా వివిధ రకాల వ్యాపారాలు కొనసాగించే దుకాణాలు ఉన్నాయి. అయితే అందులో ప్రధానంగా హోటల్, కిరాణ దుకాణం ఇతర వ్యాపారులు రోజు అంతా తమ దుకాణంలో పోగైనా చెత్తను రాత్రి పదిగంటల సమయంలో రోడ్లపై పడేస్తున్నారు. మరికొందరు హోటల్ వ్యాపారులు ప్రజలు తాగిన టీ కప్పులు, ఇతర వస్తువులు మురుగు కాల్వల్లో టీకప్పులు, ఇతర వస్తులు మురుగు కాల్వలో పడేస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది రోడ్లన్నీ ఎంత శుభ్రం చేసినా పొద్దునే రోడ్డుపై చెత్త పేరుకుపోయి పారిశుద్ధ్య లోపం దర్శనమిచ్చేది. దానిని గమనించినా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ విజయభాస్కర్ ఇప్పటికే 28మంది దుకాణాల యజమానులకు ఒక్కోక్కరికి రూ. 500ల చొప్పున రూ. 14వేల జరిమానాలు విధించారు. అయినా ఆ దుకాణాల యజమానులల్లో మార్పు రాకపోవడంతో సిబ్బందితో పాటు అధికారులు దుకాణాల యజమానుల వద్దకు వెళ్లి ఇకా నుంచి చెత్త రోడ్లపై వేయొద్దని, వేస్తే జరిమానాలు తప్పవని నోటీసులు జారీ చేశారు. అంతేగాకుండా రాత్రి 9గంటల సమయంలో ప్రత్యేకంగా చెత్త ట్రాక్టర్ పంపుతామని, తమ దుకాణంలో ఉన్న చెత్తని ఆ ట్రాక్టర్‌లో వేయాలని సూచించారు. అయినా ఎవ్వరైనా గతంలో వల్లే చెత్తను రోడ్లపై పడేస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

చెత్తవేస్తే జరిమానా తప్పదు



మండల కేంద్రంలో కొందరు వ్యాపారులు రాత్రి సమయంలో చెత్తని రోడ్లపై పడేస్తున్నారు. అలా చెత్త పడేవారికి జరిమానాలు విధిస్తాం. ఇప్పటికే రెండు నెలల కాలంగా దాదాపు 28మంది జరిమానాలు విధించాం. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ సహకరించి మునుగోడు పట్టణంలో సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించేందుకు దోహదపడాలి.

– విజయభాస్కర్, మునుగోడు ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ

మా ప్రభుత్వం, నేతలపై విమర్శ తగదు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


నకిరేకల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : బీఆర్ఎస్ పార్టీ నేతలు వారి అంతర్గత విషయాలు పరిష్కారం చేసుకోకుంటా తమ ప్రభుత్వం.. తమ పార్టీ నాయకులపై విమర్శలు చేయడాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఖండించారు. పదే పదే తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించమన్నారు. నకిరేకల్‌లోని తన క్యాంప్ కార్యలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కలిసి పనిచేశాయని ఆరోపించారు. కేటీఆర్‌నుద్దేశించి డ్రామారావు...ఒక డ్రామా కంపెనీ.. ఇక హరీశ్ రావును తొక్కడం కోసం కేటీఆర్, కవిత ఆట ఆడుతున్నారని ఆరోపించారు. బీజేపీ స్క్రిప్ట్ అందిస్తోందని, కేటీఆర్ మాట్లాడుతున్నాడన్నారు. కేసీఆర్ పక్కన దయ్యాలు ఉన్నాయని స్వయంగా తన కూతరు కవిత మాట్లాడుతోందని, ఆమె దృష్టిలో ఒక దయ్యం కేటీఆర్ మరో దయ్యం సంతోశ్ అయి ఉండోచ్చన్నారు. తమపార్టీ పై తప్పుడు ప్రచారం చేయవద్దన్నారు. రేవంత్‌రెడ్డి ప్రజలు మెచ్చిన సీఎం అన్నారు. తమ ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించింది. తమ పార్టీ అగ్రనేత రాహూల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారని అందులో భాగంగానే బీసీ కులగణన చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి ఒక రోల్ మొడల్‌గా ఉండాలనే బీసీ కుల గణన చేశామన్నారు. ఈ సమావేశంలో బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మార్కెట్, మున్సిపల్ చైర్ పర్సన్లు గుత్తా మంజుల మాధవరెడ్డి, చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వేంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు నాయకులు నకిరేకంటి ఏసుపాదం, కంపాసాటి శ్రీనివాస్, లింగాల వెంకన్న, గాదగోని కొండయ్య, పార్టీ మహిళ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్యశ్రీనివాస్ తదితరలు ఉన్నారు.

మూడు చోట్ల అండర్‌పాస్‌లు నిర్మించాలి


అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

చిట్యాల : పట్టణంలోని జాతీయ రహదారిపై నిర్మిస్తున్న మట్టికట్ట బ్రిడ్జిపై మూడు చోట్ల వాహనాలు వెళ్లేందుకు వీలుగా అండర్‌పాసులు ఏర్పాటు చేయాలని అఖిల పక్ష నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వ్యాపారస్తులు డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణంలో మట్టికట్ట బ్రిడ్జిపై అండర్ పాస్‌లు ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో అఖిల పక్ష నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం మట్టికట్టపై ఒకే అండర్‌పాసింగ్ ఇవ్వడంతో పట్టణ ప్రజలంతా ఊరంతా తిరగాల్సి వస్తుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అండర్‌పాస్‌లను మూడు చోట్లు ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులను, అధికారులను కోరారు. మూడు చోట్లు అండర్‌పాస్‌ల నిర్మాణాలను చేప్పటేందుకుగాను సహకరించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర మంత్రులను, ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసి సమస్యను పరిష్కారించాలని వినతిపత్రాలను అందజేయాలని ఈ మేరకు తీర్మానించారు. నారబోయిన శ్రీనువాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పాన్నం లక్ష్మయ్యగౌడ్, పొల్లేపల్లి సత్యనారాయణ, బీజేపీ జిల్లా నాయకులు చికిలంమెట్ల అశోక్, మాస శ్రీనువాస్, నాయకులు గుండెబోయిన సైదులు, మేడి శంకర్, కొంపెల్లి అశోక్, జనుకల లింగస్వామి, దేశపాక రాజేష్, బొబ్బల రాంరెడ్డి చొల్లేటి శ్రీకాంత్, ఆగు అశోక్ పాల్గొన్నారు.

నేడు ‘ఊగుతున్న ఉయ్యాల’ పుస్తకావిష్కరణ


బుచ్చిరెడ్డి


బుచ్చిరెడ్డి రాసిన బాల గేయాల సంపుటి

కనగల్ : తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించే బాలసాహిత్య సదస్సులో ఊగుతున్న ఉయ్యాల బాల గేయాల సంపుటి పుస్తకావిష్కరణ చేయనున్నట్లు పుస్తక రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి శనివారం తెలిపారు. సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య బాల సాహితీవేత్త పత్తిపాక మోహన్ చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. బుచ్చిరెడ్డి ప్రస్తుతం మండల పరిధిలోని చినమాధారం ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలి


విద్యార్థినిని సన్మానిస్తున్న ఎంఈఓ, లయన్స్ క్లబ్ సభ్యులు

చిట్యాల : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చిట్యాల ఎంఈఓ పానుగోతు సైదానాయక్ అన్నారు. చిట్యాల మండలంలోని జెడ్పీహెచ్ఎస్‌లలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానంతో పాటు నగదు బహుమతి, జ్ఞాపికలను అదజేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన క్లబ్ సభ్యులు పాటి మాదవరెడ్డి, కమ్మంపాటి సతీష్, మునుగోటి స్వామి, రేగులగడ్డ నర్సింహాగౌడ్‌లు వ్యవహరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పంతంగి కరుణాకర్‌గౌడ్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, వరకాంతం భాస్కర్‌రెడ్డి, గంగాపురం భాస్కర్‌గౌడ్, రంగా వెంకన్న, మేడిశెట్టి శ్రవణ్ పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

మర్రిగూడ : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్‌లు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల, పేద ప్రజల హక్కుల కోసం పోరాడే మావోయిస్టులను హతమారుస్తుందని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధం అని చెప్పినా కూడా కేంద్రం వినకుండా విచక్షణ రహితంగా మావోయిస్టులను చంపుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో 12గురుకుల పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. అనంతరం మండల ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా ఇస్కిల్ల మహేందర్, అధ్యక్షుడిగా సాయికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఐతపాక హరికృష్ణతోపాటు మరి కొందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పొట్ట అశోక్, ఆంబోతు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకునేలా బోధన ఉండాలి



నకిరేకల్ : ముగింపు సెమినార్‌లో మాట్లాడుతున్న బి.కృష్ణారెడ్డి


తిప్పర్తి : మాట్లాడుతున్న ఎంఈఓ నర్సింహనాయక్

నకిరేకల్ : విద్యార్థులను ఆకట్టునేలా.. ఆసక్తి పెంచేలా బోధన సాగాలని ఇంగ్లిష మోటివేషనల్ స్పీకర్ బి. కృష్ణారెడ్డి సూచించారు. నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్, బాలికల పాఠశాలల్లో నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం మండలాల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఎస్జీటీ ఉపాధ్యాయులు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలకు ఐదు రోజుల పాటు నిర్వహించిన వృత్యంతర శిక్షణ శనివారంతో ముగిశాయి. ముగింపు సందర్భంగా మూడు మండలాల ఉపాధ్యాయులతో ఉమ్మడి స్థానిక హైస్కూల్‌లో ఇంగ్లిష్ భాషను ఏ రకంగా సులభ పద్ధతిలో బోధించాలనే అంశంపై మోటివేషనల్ స్పీకర్లతో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. అత్యాధునిక సాంకేతికలను జోడించి బోధించడానికి అలవాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంఈఓలు మేకల నాగయ్య, ఎం.సైదులు, ఎ.రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి

తిప్పర్తి : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని మండల విద్యాధికారి నర్సింహనాయక్ అన్నారు. ఆయన మండల పరిధిలోని కేశరాజుపల్లి ఉన్నత పాఠశాలలో ఐదు రోజుల నుంచి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం ముగింపు రోజు పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జూన్ మొదటి వారం నుంచి ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు శేషయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, మధుబాబు, చక్రు ఉపాధ్యాయులు నామిరెడ్డి మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకయ్య, శంకర్, గుర్రం రవి, తిరుమల్‌రెడ్డి, నర్సయ్య, మాధవి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభను విజయవంతం చేయాలి

మునుగోడు : ఈ నెల 29న సింగారం గ్రామంలో నిర్వహించే సీపీఐ మండల మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుర్జ రామచంద్రం కోరారు. శనివారం మునుగోడు సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రతి కార్యకర్త పోరాడాలన్నారు. కొన్నేళ్లుగా సీపీఐ పేద ప్రజల హక్కుల సాధనకు చేస్తున్న పోరాటాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చాపల శ్రీను, మండల కార్యవర్గ సభ్యుడు బి, లాలయ్య, చలపతి, లింగయ్య, యాదయ్య, పాండు, వెంకన్న, కైలాస్ గౌడ్, ముత్తయ్య పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రం

శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


ఉరుమడ్లలో క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేస్తున్న వెంకట్‌రెడ్డి

చిట్యాల : యుజవన క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసకోని క్రీడల్లో రాణించాలని జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి కుంభం వెంకట్ రెడ్డి తెలిపారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత హాకీ క్రీడా శిక్షణ శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఆయన పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 14 గ్రామాల్లో వివిధ రకాల క్రీడాల్లో శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు, క్రీడాకారులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నరు. ఈ కార్యక్రమంలో హాకీ శిక్షకుడు గంగాపురం రాము, క్రీడాకారులు ఎలుగు చంద్రశేఖర్, ధర్మేందర్ పాల్గొన్నారు.

ఎంపీఎల్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

చిట్యాల : విష వాయువులతో కూడిన కాలుష్యాన్ని వెదజల్లుతున్న చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ పరిధిలోని ఎంపీఎల్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని సీపీఐ చిట్యాల మండల కార్యదర్శి ఎం.డీ అక్బర్ డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చిట్యాల తహసీల్దార్ క్రిష్ణ నాయక్‌కు శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీఎల్ పరిశ్రమ వెదజల్లుతున్న బూడిద, పొగతో ఆ పరిశ్రమ సమీపంలోని చిట్యాల పట్టణంలోని నివాసల్లో ఉంటున్న వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, చిట్యాల పట్టణ కార్యదర్శి ఎస్‌కె.షరీఫ్, నాయకులు దేశగాని బాలరాజు, నర్రా శేఖర్‌రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం


ఐఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

కేతేపల్లి : విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో ఐఎన్‌టీయూసీ 327యూనియన్ నిరంతరం ముందుంటుందని అధ్యక్షుడు ఎమ్.సురేష్‌కుమార్ అన్నారు. శనివారం మండలకేంద్రం కేతేపల్లిలో విద్యుత్ ఉద్యోగుల సంఘం 327(ఐఎన్‌టీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో ఆయన పాల్గొని జెండా ఆవిష్కరించి మాట్లాడారు. విద్యుత్ సంస్థలో ఆర్టిజన్స్, ప్రైవేట్ కలెక్షన్ ఏజెంట్లు, స్పాట్ బిల్లింగ్, స్టోర్ హమాలీ తదితర కార్మికుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆహ్వానించారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు సంఘం తరపున కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు అమర్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ డివిజన్ అధ్యక్షులు కోమటిరెడ్డి సమిరెడ్డి, కార్యదర్శి పాండు, శ్రీనివాసులు, ప్రతినిధులు రాములు, కొడిదల శ్రీను, వెంకన్న, బిక్షంరెడ్డి, వెంకట్రావు, నాగిరెడ్డి, నరేందర్, గోపి, రవిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శివాలయ రజతోత్సవాలు


ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : నకిరేకల్‌లోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మించి 25ఏళ్లు పూర్తవుతున్న వేళ ఆయల రజోత్సవాల అవుతున్న వేళ ఆలయ రజితోత్సవాలను ఆదివారం నిర్వహిస్తున్నారు. ఈ రజతోత్సవ ప్రచార కరపత్రాలను శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం విడుదల చేశారు. రజతోత్సవాలతో పాటు మాస కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఉప్పల రమేశ్ తెలిపారు. మూలవిరాట్‌కు అభిషేకాలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్న చంద్రశేఖర్, కొండ వెంకన్న, బొప్పని యాదగిరి, కందాల ప్రవీణ, కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి ఏసుపాదం, చౌగోని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత


ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

నార్కట్‌పల్లి : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కంచోజు వెంకటాచారి కుటుంబానికి 1998–99 పదో తరగతి మిత్రులు రూ.30వేలను ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో సీహెచ్ సుధాకర్, పి. రామచంద్రం, పి. కవిత, ఎం పద్మ, కె.పురుషోత్తం, మధనాచారి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు జాతర పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

మర్రిగూడ : టీజేఎఫ్ ఏర్పాటై 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈనెల 31న నిర్వహించే జర్నలిస్టు జాతర మహాసభ పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని జలవిహారల్‌లో ఈ జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తు జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వడ్డె రమేష్, గుణగంటి యాదయ్య గౌడ్, జర్నలిస్టులు వెంకటేశ్వర్లు, కొంపల్లి నాగరాజు, తుప్పరి రఘు, అబ్దుల్ రజాక్, కుక్కల వెంకటేష్, ఏర్పుల శ్రీశైలం, సిద్దగోని మహేష్‌గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, దుబ్బ మల్లేష్, సిరిపంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ ఫలితాల్లో విద్యార్థిని ప్రతిభ

నల్లగొండ : పాలిసెట్ ఫలితాల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలోని న్యూస్ స్కూల్ విద్యార్థిని జి. వాగ్దేవి రాష్ట్ర స్థాయిలో 51వ ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చిందని ఆ పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి తెలిపారు. శనివారం ఆ విద్యార్థి వాగ్దేవిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈకార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, ప్రిన్సిపాల్ అలుగుబెల్లి తిరుమలరెడ్డి, స్పందన, పర్వతరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చివేత

శాలిగౌరారం : మండలంలోని శాలిగౌరారం–గురుజాల ఆర్‌అండ్‌బీ రోడ్డు రామగిరి నుంచి గురుజాల వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవు గుంతలు పడి అధ్వానంగా మారింది. దీంతో ప్రయాణికుల ఇబ్బందులను తీర్చేందుకు మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.50 వేలు ఖర్చుపెట్టి శనివారం రామగిరి నుంచి గురుజాల వరకు రోడ్డుపై ఏర్పడిన గుంతలలో మట్టిపోయించి చదును చేశారు. చైత్ర ఫౌండేషన్ చైర్మన్ సొంత డబ్బులతో సమస్యను తీర్చడంపై ప్రజలు రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

తిప్పర్తి : మండలంలోని సర్వారంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తగుళ్ల వెంకన్న కుటుంబాన్ని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఆ కుటుంబానికి రూ.20వేలను అందజేశారు. నాయకులు రవీందర్‌రెడ్డి, దేవేందర్, గోవర్దన్ ఉన్నారు.

నోములలో ఎమ్మెల్యే పూజలు

నకిరేకల్ : మండలంలోని నోముల గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించి ప్రతిష్ఠించిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శనివారం భక్తులు బోనాలు సమర్పించారు. ఈ వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ , నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ బాదిని వెంకటరమణ, కుంచం రమణమ్మ సోమయ్య, నాయకులు యాసా కరుణాకర్‌రెడ్డి,గాదగోని కొండయ్య, తదితరులు ఉన్నారు.